

NEELAMBAR KESHABLAL RASIKLAL BISHAYEE & Co.

నీలాంబర్ కేశవలాల్ రసిక్‌లాల్ బిషాయి అండ్ కో.,
225, హారిసన్ రోడ్, కలకత్తా.

సిల్కు ప్రింటు చీరలు, జాకెటుగుడ్డలు, నార్మడి బట్టలు, బొదామి రుమాళ్లు, ఓణీలు వగైరాల మాన్యుఫాక్చరర్లు.

మద్రాసు బ్రాంచి: రాజేంద్రలాల్ బిషాయి,
నెం. 8, గోడవున్ వీధి, ఉ. టి., మదరాసు.

225, Harrison Rd. Calcutta.
Branch:- RAJENDRALAL BISHAYEE
8, Godown Sreet, Madras.



కొద్ది ప్రతులు ప్రింటుకాబడినవి. త్వరపడుడు.

— అనుభవ —
హోమోపతి పశువైద్యచింతామణి

గ్రంథకర్త: డాక్టరు బి. యల్. నారాయణరావు, అంధ్రదేశములో పేరుపడిన ప్రఖ్యాత పశువైద్యగ్రంథము. ఇందు హోమోపతి చికిత్సలేగాక ఆయుర్వేద, అల్లోపతి చికిత్సలును తెలుపబడినవి. ఇయ్యది హోమోపతి మెడికల్ కాలేజివారి పాఠ్యగ్రంథము. వీనిపల రు 4-0-0 లు. హోమోపతి మెడికల్ హాల్,
చోడవరం, S.O. కింతాడకోటపాడుపోస్టు, విశాఖపట్నం జిల్లా.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం
చింతలూరు - ఆలమూరు, పశ్చిమ గోదావరి
శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును
ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 84 బ్రాంచీలు గలవు.

ఒకరుమాత్రం

[కథ]

చా. వెంకటశాస్త్రి

"ఏంరోయి! కేశవా!"

అనుకుంటూనే వున్నాను ఎప్పుడోప్పుడు యిలా దినుతా పని. కాని యింత తొందర్లోనే యింత అవాంతరం సంభవిస్తుం దనుకోలేదు.

నాలుగేళ్లయింతర్వాత కల్సుకోటం— నాలుగు రోజులనుంచీ యిక్కడే తిరుగుతున్నా డని వినికిడి. వాడికి నే నెక్కడ వుంటున్నదీ తెలీకుండా చేద్దా మనుకుంటూనే వున్నాను. కాని చేతులు దాటిపోయింది.

"ఏం రోయి" — అంటూనే లోపలికొచ్చాడు.

"ఎప్పుడు రావటం"

దానికి సమాధానం (అనవసరం అనే ధీమాతోనేమో!) అన్నా యివ్వకుండా "యిక్కడేనా నీవు వుంటం" అన్నాడు.

మొత్తంమీద వ్యవహారం తేలిపోయింది కనక యింకనన్నా మర్యాదగా మాట దక్కించుకోవా లనుకున్నాను.

"ఎట్లా కనుక్కున్నావురా నే నిక్కడున్నాన—" అనునుమతి వాడిలో విజయసూచకం కన్పడింది నా!

"అబ్బ! ఎంతకష్టపెట్టావురా" అంటూ తనపడ్డ యాతనంతా నన్నూహించుకోనిచ్చాడు. వాడిక్షేమకు నేనే బాధ్యుణ్ణి అని నన్నూహించుకోమని వాడిప్రయత్నమేమో! క్షేమ సమాచారాల పరామర్శలు—సంపాదనమీద వ్యాఖ్యలు—సామాన్యపంధాలోనే నడిచినయి.

నెప్పాడు వాడిచ్చించి దెందుకో! యీ వూళ్లో వాడికెవరో ఉద్యోగం యిప్పిస్తా నన్నారట. అసలువాడు నిన్న కనిపించాట్ట కూడాను.

"అప్పట్నుంచీ ఉద్యోగం లేకుండా తిరుగుతున్నావా?"

"ఏం చేస్తాం చెప్పు! ఒక వ్యక్తిత్వంతో అవస్థపడుతున్న వాళ్లంగా!"—అదికూడా వాళ్లోని ప్రత్యేకతకు ఆరోపించుకున్నాడు.

ఆసాయంత్రానికి వాడు సామాన్యుడ గాడు. నేను రమ్మనమన్లేదు. వాడు వస్తా నని చెప్పలేదుకూడా!

వాడి ప్రయత్నం అంతా చూసినతర్వాత కొవన్లేకపోయినాను.

"నువ్వొక్కడివేగా వుంటం" అన్నాడు. అందులో వీడికా అబద్ధం చెప్పటం! ఆవలించకముందే నేను లెక్కపెట్టేరకం. నేను కనక అబద్ధం చెప్పాం లే అది తప్పక సరిపట్టి తీర్తాడు. దాన్ని బయటపెట్టటానికి, ఉద్యోగంప్రయత్నంకూడా మానుకుని, వాడు వచ్చింది దానికోసమే అనుకున్నట్టుగా ప్రయత్నం చేస్తాడు.

"ఆ, ఫరవా లేదులే! యింకో నాలుగు రోజుల్లో నువ్వు ఉద్యోగంలో చేర్తావుగా..."

కొదవ్లేక మొహమాటంతో, త్వరలో చెమర్చుకుని కాళ్లూ వేళ్లూపట్టుకుని బ్రతిమాడటం.....

"అందాకాకూడా అక్కర్లేదు లేరా!"

యీసారి వాళ్లో సుగుణమేమిటంటే ప్రతి ఖర్చుకూ నామీద ఆధారపడ్లేదు. జనకటి మోస్తరుగా జబ్బదనీగా నన్ను యాచించలేదు. ఉద్యోగం కోసంవచ్చి యితర్లను విసిగించకూడ దనుకున్నాడో, ఏమో, కాని వాడి ఖర్చులనుగురించి నన్ను విసిగించలేదు.

మొదటి రెండురోజులూ ఏమీ అన్లేదు. ఏదో పనిమీద తిరిగి వస్తుండేవాడు. ఏం పనో నాకు చెప్పేవాడు కాదు. చివరకు వాడు పడ్డక్లేశమును నన్నూహించుకో నిచ్చేవాడు.

తత్ఫలితం వాడితో బాటు వాడి స్నేహితులు యిద్దరు దిగారు. వా ళ్లెవరో! అంతకుముందు వాళ్లను చూసిన ఎరుక లేదు.

వాళ్ల ఆకారాన్ని బట్టి, వాళ్లు మొదట్లో అరవ్వాళ్లేమో ననుకున్నాను. కాదుట, పక్కా తెలుగువాళ్లట! అయితే వచ్చీరాని అరవంతో, తెనుగే వాళ్లకు కొత్త అని రుజువు పర్చటానికి ప్రయత్నం వాళ్లల్లో స్పష్టంగా కన్పిస్తుంది.

వాళ్లుముగ్గురూ ఒక్కొక్కసారి అరవంలో మాట్లాడుకోటం మొదలెట్టేవారు. అరవ్వాళ్ల హోటళ్లు సందర్శించటంవల్ల, వాళ్లకు భాషలో కలిగిన ప్రవేశాన్ని నా ఎదట ప్రదర్శిస్తూండేవాళ్లు. వాళ్లను గురించి నేనేం అనుకుంటున్నదీ వాళ్లకు పట్టినట్టు లేదు. ఒక్కొక్కసారి నేను లేనట్టే సంచరించేవారు.

కొన్నాళ్లకు ఎంతేదాకా వచ్చిందీ అంటే, అసలువాడు ఉంటూండకపోయినా, వాళ్లిద్దరి దాకిమట్టుకు తప్పేదికాదు. ఇంతా పస్లో వున్నానన్నే, అది మానుకుని, వాళ్లు అడిగినదానికి సమాధానం చెప్పాల్సిందే! వాడద్దర వాడిమటకన్న వాడి స్నేహితుల మాటకు ఎక్కువ విలువవుంది: ఎందుకంటే వాళ్లు వాడికి ఆప్తులగా! ఆడిగాక ముసుగుబుటంవల్ల నోరూరుకుని అవస్థపట్టటమేగా నేటి సంప్రదాయం కల్లు కలిగిన ఫలం!

ప్రపంచంలోని ప్రతిదాన్నీకూడా వాళ్లు అనుపమ అభిప్రాయాలతో విశ్లేషించేవాళ్లు. ఏదేదో అనుకుంటుంది యిష్టమొచ్చినట్టుగా మాట్లాడుకుంటుండేవాళ్లు. వాళ్ల ఆకాండంవల్ల యితర్లు ఎంతెగా యిదవుతున్నారో వాళ్లకు అవగాహన ఉండేదికాదు. "ఉద్యోగం ఏమయిందిరోయి! కేశవా!"

"ఏమయిందీ...ఓ అరవ్వాడిని పెట్టారు అందులో!" అన్నాడు వాడు, వాడి విచారాన్ని నేను గ్రహించాలనే ఆశతో.

అందుకనేనేమో వాళ్లు అరవం నేర్చుకుంటున్నది. యీసారి కనక వాళ్లకు అరవం వచ్చుననేది రుజూపరిస్తే ఉద్యోగానికి చాన్సు ఉంటుందనేనేమో!

తమాషా! ఆముగ్గురూకూడా ఉద్యోగం కోసం వచ్చినవాళ్లట! ముగ్గురూ ప్రతిరోజూ ఉద్యోగంకోసం ప్రయత్నం చేస్తుండేవాళ్లు. అయితే ఉద్యోగం రాలేదే అన్న విచారం వాళ్లల్లో ఎవ్వరికీ లేదు. వాళ్ల విధిమట్టుకు నెరవేరుస్తుండేవాళ్లు.

2

పాపం నేను వున్న ఆ రెండేళ్లల్లో ఆయన నాతో ఎప్పుడూ మాట్లాడి ఎరగడు. అందాకా ఎందుకూ మొన్న మొన్నటి దాకా నే నెవరో, నా పేరేమిటో తెల్సింది కాదు.

ఎంతో అనుమానంతో సంశయిస్తూవచ్చాడు "మీతోటి చెప్దా మనుకుంటున్నాను" అన్నాడు.

ఆయన వచ్చిం దెందుకో ఊహించుకోలేగాను కాని—అది అట్లా ఆయన్ని కలవరపరుస్తుం దనుకోలేదు.

"చూడండి... యిది సంసారపు కొంపలేగాని, నాటకాలేశే థియేటర్లు కావుగా" అన్నాడు.

అప్పుడు కాని నానిస్పృహాయత బయటపడింది గాదు. మొహమాటంవల్ల నాకే గాదు, పాపం, ఆయనకూడా అన్యాయమే జరిగింది.

"పొద్దస్తమానమూ ఒకటే అరవమయితే ఎట్లా చెప్పండి. మీయింటవతల అసలు అరవ్వాళ్లున్నారు కాని యింత యిబ్బంది పెట్టటం లేదు వాళ్లు. అయినా నెమ్మదిగా మాట్లాడుకోకూడదూ... అసలు, వా ళ్లెవరండీ"

నిజానికి వాళ్లెవరు! అసలు నా కేం సంబంధం! ఏం అని చెప్తాను.

"చూస్తాన్లెండి...నేనూ అనుకుంటున్నాను. కాని యింతదాకా..."

"యిన్నాళ్లూ మీరు యోచించుకోలేరా అని వూరుకున్నాను. చూడండి. మొన్న మట్టుకు మొన్న...నీరు యింట్లో లేకుండుటాను. వచ్చారు వా ళ్లిద్దరూ. కేశవా, కేశవా అని మాతలుపు బద్దాబద్దా బాదారు బహుశా మీ యిల్లుతలుపు తాళం వేసుందనుకున్నాను. అంతే అర్ధరాత్రి యింత ఆగడి మయితే ఎట్లా బాబూ... నే నున్నాను కాబట్టి సరిపోయింది. లేకపోతే..." అంటూనే వెళ్లాడు తనపని పూర్తయినట్టుగా.

అవును మరి! ఏం చేస్తాడు. పెద్దమనిషి కాబట్టి యిన్నాళ్లూ ఓపిక పట్టగలిగాడు. లేకపోతే వాళ్ల చేష్టలికి ఏదయినా చేయించగలిగేవాడే! నన్ను చూసి ఊరుకున్నాడు కాని

మిగతావా ళ్లిద్దరూకూడా సామాన్యులోడిగారు. యిప్పుడు యింట్లో రచ్చ ఎక్కువైంది. వాళ్ల సిగిరెట్లు—వాళ్ల పుస్తకాలు— వాళ్ల కోసం వచ్చే జనం— వాళ్ల గుడ్డలూ— యిల్లంతా ఘోరాలంగా వుంది.

"మన ముగ్గుర్లో ఎవరికి ఉద్యోగం వస్తే నా సరేగా" అన్నాడు మావాడు.

మిగతావా ళ్లిద్దరూ ఆమోదించారు. వాళ్లందరూ కలిసివుండేట్టు ఒప్పుకున్నారు. నాకు తెల్సు యిదంతా వాళ్లకు త్వరలో ఉద్యోగం రాబోతున్నదని నే నూహించుకోవాల్నని వాళ్ల ప్రయత్నం.

3

మావాణ్ణి వదలించుకోవాలి. ఎట్లా!

వాడు ఒక్కడూ కాదాయెను! రోజు రోజుకూ వచ్చేవాళ్ల సంఖ్య పెరిగిపోతున్నది. నాకేగాదు అవతలి పెద్దమనిషికూడా వాళ్లమీద అసహ్యం కలిగింది.

ఏంచేస్తే పోతారో!

అసలు అవతలివాళ్లను గ్రహించుకుని నడిచే రకంగాదు వాళ్లది. తిట్టున్నా మమ్మల్ని కాదులే అనుకునేరకంవాళ్లతో వేగడం ఎట్లా!

ఏమవుతుందో చూద్దామని ఒకరోజున "యిల్లు మార్చాలనుకుంటున్నానురా" అన్నాను.

"ఆ, ఎందుకూ మేం పోతాంలే" అని అంటారేమోనని ఆశకల్గింది.

"అవును, నాకూ అవుదామే కలిగింది. మాడు, దీంతుంప లెగ! రెండ్నెల్లయినట్టు కదా. యీపాటికి రెండ్నెల్లజీతం ముట్టాల్సింది. యింతవరకూ అతీ గతీ లేదు. నీకూ ఆ అభిప్రాయం ఉందన్నమాట. అసలింట్లోనే వుంటేనా దరిద్రం" అన్నాడు వాడు.

నాపని తేలిపోయింది. యింక వాళ్లమీద నాకు ఏలాటి అధికారమూ లేనట్టుగానే ఎంచుకున్నాను.

వర్షన నాలుగురోజులు యిల్లకోసం తిరిగార్ట. కాని నలుగురికీ సరుపుతూనా వుండే భాగాలు లేకట!

వాడు వచ్చి "మంచిపోయిన్నదాకా దేవం. డబ్బు ఎంత పెట్టామన్నా యిల్లకు కరువయింది" అన్నాడు.

డబ్బు పెట్టేదే నేనేగా! ఎంగయితే నాకేం! అసలు వాళ్లకి ఆ ఆలోచనే అవసరం.

వాళ్లు తేల్చుకున్నారు వాళ్లకు ఉద్యోగం రాకపోవటానికి కారణం. యింట్లో దరిద్రం ఉండట. నయం యింకా ఆడేపతి నాలోనే వుండ స్లేను.

యింటిపక్కనఉన్న పెద్దమనిషి వాళ్లను గురించి నన్ను హెచ్చరించటం జాస్తి అయింది. పాపం! ఆయనవిషయం మరీ అన్యాయం అయింది. నలుగురు ఆడపిల్లలు కలవాడు— మరి యింటవతల కుంటట్లాగా వీళ్లు.

యీసారయినా గెలుస్తా ననుకున్నాను.

సంగీతంలో తన్మయత్వం పొందినవాణ్ణి తట్టి "ఒరేయి! చూడు. నన్ను మా మేనేజరు శెలవుపెట్టమన్నాడు" అన్నాను.

"ఎందుకని" ముగ్గురూ ఆశతో చూశారు.

"వాళ్లతరఫ్‌వాణ్ణి దాన్లో ప్రవేశపెట్టామని..."

"ఆయన అరవ్వాడేనా" వాళ్లకోపం అప్పటిగ్గాని చల్లార్లేదు.

"ఎన్నాళ్లు"

"నెల"

"అయితే నీ కింక జల్సా అన్నమాట" అన్నాడు.

"కాదు వెళ్తున్నాను, మాయింటికి"

"కాదుకుకీ...ఎందుకీ దండగయిక్కడి. మాకంటే తప్పదుగాని..." అని నేను వెళ్లటం మంచిదనే సలహా యిచ్చాడు.

"మేస్టారూ, యీసారి మీరు వచ్చేటప్పటికి మేం ఉద్యోగస్తులమయి కూర్చుంటాం" అన్నాడు యింకొకడు.

కాని వాళ్లు పోయేదీ, లేందీ తేలలేదు. ఎట్లా విషయం మరి!

సాయంత్రానికల్లా ప్రయాణమన్నాను బయటపెట్టాను.

వాడు వచ్చి "యింటినిగురించి నీకు దిగుల్పక్కర్లేదు. జాగ్రత్తగా మానే బాగ్యానాది" అన్నాడు.

నాగుండెల్లో రాయిపడ్డది. వాళ్లు ఒప్పేట్టు లేరు.

ఆనాటికి రైలు తప్పిందని ఉపాయం పేనినన్నాడు నిజంగా శెలవుపెట్టి (మాటకుక్కించుకోటానికి) అక్కణ్ణుంచి బయలుదేరాను.

సక్కగా నెలకు వచ్చాను. ఉద్యోగం కోసం ప్రయత్నం చేసేవాళ్ల సంఖ్య మా యింట్లో ఎక్కువయింది.

"దారా...ఎప్పుడూ రాక" నన్నాహ్వానించాడు మావాడు.

కొత్తవాళ్లు నన్నూ ఉద్యోగంకోసం ప్రయత్నంచేసే వాళ్లల్లో ఒకడిగాభావించ ఎగతాళిగా మాట్లాడ్డం మొదలెట్టారు.

"నీ కో యిల్లు మాట్లాడాను, ఒక్కడివే వుండా లనుకుంటున్నావటకా" అన్నాడ మావాడు నవ్వుతూ.

"ఎక్కడ!"

యింటిపక్క పెద్దమనిషి ఖాళీచేశాట్ట వీళ్లగొడవ పల్లేక. అప్పట్నుంచి యిప్పటిదాకా వీళ్లను చూసి ఆయింటికి అద్దెకు ఎవరూ రావటంలేదుట. ఆయన పడ్డ అవస్థంతా ఊహించుకున్నాను. నేను న్నా నాపని అంతేగా మరి!

ఆస్థితిలో నేనేమన్నా అంటే నాపని అన్యాయం అవుతుంది. ఊరుకోవటమే మంచిది. వాళ్లకు ఆయిల్లు వదలి పెట్టటమే మంచిది. ఆస్థితిలో నేనేకాదు ఎవళ్లయినా అట్లా చేయాల్సివచ్చేదే!

"పోతాను"

"ఉండరా. మంచి సినిమా ఒకటుంది చూసిపోదువుగాని" అన్నాడు మావాడు.

జాగ్రత్త!

దగ్గు, శ్వాసలను నేడు అశ్రద్ధచేసిన రేపు అవి చాలా బాధపెట్టును. తరుచుగా అవి న్యుమోనియా, ప్లూరిసీ, ఉబ్బసము, క్షయ మొదలగు వ్యాధులకు సూచనలు. దగ్గు, శ్వాసలు రాకుండ ముందు జాగ్రత్త వహించుడు. అవి వచ్చినపుడు అశ్రద్ధచేయకుడు. మంచిమందును తీసుకొనుడు.

కాసబిన్

దగ్గు, శ్వాసలకు శ్రేష్ఠమైన మందు.

శాస్త్రయుక్తముగా తయారుచేయబడినది.

BENGAL CHEMICAL
CALCUTTA - BOMBAY.
మద్రాసు ఏజంటు:
యస్. దేశాయిగౌండర్ & కో,
41, బందరుకీడి, మద్రాసు.

నటీమణులవలె మీసౌకర్యసౌందర్యమును కాపాడుకొనుడు!



లక్సు టాయిలెట్ సబ్బు

"నేను అనేక సంవత్సరములనుండి అనుసరించునట్టి సౌందర్య చికిత్స బహు సులభమైనదని" లీలా చెప్పుతూవుంటుంది. అది లక్సు టాయిలెట్ సబ్బును సరియైన విధంగా వుపయోగించటమే. ఈ సున్నితమైన సబ్బుయొక్క చుడుకైన నురుగుతో శరీరమును రుద్దుకొని శుభ్రముగా కడుగుకొనిన యెడల చర్మము మృదువుగాను, నిర్మలముగాను వుండి మంచి సువాసన నిచ్చును.

LTS. 128-111-40 TL
LEVER BROTHERS (INDIA) LIMITED

మీ రేల యౌవనముగాను, ఆకర్షణీయముగాను ఉండగూడదు

ప్రతిరాత్రి రెండు బైలీబీన్సు పుచ్చుకొనవలె నను సూత్రమును అనుసరించినయెడల మీరు బలముగా నుండవచ్చును. అవి మీ కండ్లలో కాంతిని చేకూర్చి మిక్కిలి మీ యౌవనమును కొన్ని సంవత్సరములు పడుచుగా నుండునట్లు చేసి, మంచి ఆరోగ్యమును చేకూర్చును.

బైలీబీన్సు మీ ముఖవర్చస్సును శుభ్రపర్చి పృథక్త్వమును పోగొట్టును. అందుచే, మీరు ఆకర్షణీయముగాను, యౌవనముగాను నుండవలె నన్న నిద్రింపబోవుటకు ముందు బైలీబీన్సును సేవించుడు.

ప్రతిరోజు 1,000,000 బైలీబీన్సుకుపైగా అమ్మబడుచున్నవి.

కొత్త స్టాకులు వచ్చినవి.

లోకల్ ఏజంట్లు:
దాదా అండ్ కో, పి. టి. మద్రాసు

బైలీబీన్సు పనిచేయువిధము:—బైలీబీన్సు శుద్ధమైన దుంపపదార్థములచే తయారుచేయబడుటచే ప్రతిరాత్రియు సుఖముగా సేవించవచ్చును. అవి కాలేయమును బలపర్చును, రక్తమును శుద్ధపర్చును, ప్రతిదినమును సుఖవిరేచనమునట్లు చేయును.

BILE BEANS
బైలీబీన్సు మిమ్మలను యౌవనముగా నుంచును

అధికముగా ఖర్చుచేయక మీయొక్క పండ్లను, నోటిని సరియగు మార్గమున శుభ్రపరుచు కొనుటకు వీలగును!



పంటిని తోముటకు ఇది సరియగు మార్గము

కూడదు: మంచి వాసనలేని ఏ వస్తువును ఉపయోగించ కూడదు. నోరు శుభ్రముగా లేని ఎడల దుర్వాసన కొట్టును.

మంచిది: క్రిమి నాశన గిబ్స్ డెంటిఫ్రిస్ మంచి వాసనయు, మంచి రుచియును కలిగించు చున్నది. నోటిని ఆరోగ్యముగా యుంచునట్లు చేయు చున్నది.

ఖర్చు అధికము లేదు. నెలకు ఒక అణా మాత్రమే ఖర్చగును గిబ్స్ డెంటిఫ్రిస్ ఖరీదు చాలా తక్కువ. ఎక్కువ కాలము వాడవచ్చును. ఇట్టి అత్యర్థమైన క్రిమినాశన డెంటిఫ్రిస్ 500 సారులు ఉపయోగించదగినది. ఒక అందమైన పెట్టెలో యున్నది.

Gibbs Dentifrice
ఉపయోగించుట సులభము
GD-111-111 TL
D. & W. GIBBS LTD., LONDON, ENGLAND